పత్రికా ప్రకటన

# శాసన పరిషత్ సభ్యులుగా 10 మంది ప్రమాణ స్వీకారం

## త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్న మరో శాసన పరిషత్ సభ్యులు

అమరావతి, డిశంబరు 08 : ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కు నూతనంగా ఎంపికైన 11 మంది సభ్యులలో 10 మంది బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు, మరో సభ్యులు త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. బుధవారం అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన బహిరంగ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ అధ్యక్షులు కొయ్యే మోషేను రాజు ఎనిమిది మంది సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మరో ఇద్దరు సభ్యులు ఆలస్యంగా రావడంతో శాసన పరిషత్ లోని ఆయన ఛాంబరులో వారిచేత అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేయించారు.

శాసన పరిషత్ సభ్యులుగా నూతనంగా ఎంపికై అనంతపురం స్థానిక సంస్థలకు చెందిన ఎల్లారెడ్డిగిరి శివరామిరెడ్డి, గుంటూరు స్థానిక సంస్థలకు చెందిన డా.ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మురుగుడు హనుమంతరావు, విజయనగరం స్థానిక సంస్థలకు చెందిన ఇందుకూరి రఘురాజు, విశాఖపట్నం స్థానిక సంస్థలకు చెందిన వరుదు కళ్యాణి, చెన్నుబోయిన శ్రీనివాసరావు (వంశీకృష్ణయాదవ్), చిత్తూరు స్థానిక సంస్థలకు చెందిన కృష్ణ రాఘున జయేంద్ర భరత్ మరియు ప్రకాశం స్థానిక సంస్థలకు చెందిన తుమాటి మాధవరావు ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ సభ్యులుగా బహిరంగ కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. కృష్ణా జిల్లా స్థానిక సంస్థలకు చెందిన రఘురామ్ తలశిల, అరుణ కుమార్ మొండితోక శాసన పరిషత్ అధ్యక్షుల ఛాంబరులో ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. తూర్పు గోదావరి స్థానిక

సంస్థలకు సంబందించి శాసన పరిషత్ సభ్యులుగా ఎంపికైన అనంత సత్య ఉదయ భాస్కర్ (బాబు) త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, బుగ్గాన రాజేంద్రనాథ్, ఆదిమూలపు సురేష్, శంకర నారాయణ, మేకతోటి సుచరిత, ప్రభుత్వ ప్రజావ్యవహారాల సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి  తదితరులతో పాటు పలువురు శాసన పరిషత్ సభ్యులు, శాసన సభ్యులు, అసెంబ్లీ కార్యదర్శి పి.బాలకృష్ణమాచార్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

(ప్రచార విభాగం సమాచార, పౌర సంబంధాల శాఖ అమరావతి సచివాలయం వారిచే జారీ చేయడమైనది)